అమరజీవి పొట్టి శ్రీరాములు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తెలుగు భాష మన మాతభాష అని, తెలుగువారికోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అన్నది అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే అని జిల్లా ఇంఛార్జి మంత్రి కె నారాయణ స్వామి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీస్ గౌరవ వందన స్వీకరణ, పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలు సమర్పించి హాజరయిన విద్యార్థులను, అధికారులను, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కలెక్టర్ కె.వెంకటరమణ రెడ్డి, ఎస్.పి. పరమేశ్వర రెడ్డి, జేసి డి కె.బాలాజీ , అడిషనల్ ఎస్.పి. వెంకట్రావు, డి ఆర్ ఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి సిపాయి సుబ్రహ్మణ్యం పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.

నా(వే)ట్లు..!

- విత్తనం వెదజల్లడమే..
- పెట్టుబడి భారమే కారణమా..
- తూర్పున మారిన సేద్యం తీరు
- తరుమకొస్తున్న కరువు ఛాయలు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

నాట్లు వేయడం మోటయ్యింది అనేకంటే పెట్టుబడి భరించడం కష్టమయ్యింది. 'రైతే రాజు..రైతు లేనిదే రాజ్యం లేదు' ఇలా అన్నదాత గురించి పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడమే తప్పు..క్షేత్ర స్థాయిలో వారి కష్టాలను పట్టించుకునే నాథుడే లేడు..అయినా ఏటా పెరుగుతున్న పెట్టుబడి భారాల నడుమే రైతన్న చెమటోడ్చి సేద్యం చేస్తున్నాడు..దేశానికి పట్టెడన్నం పెడుతున్నాడు. మరో పక్క కరువు రక్కసి కోరలు చాచేందుకు సిద్ధపడుతుండటంతో ఆ పరిస్థితులను అధిగమించేందుకు తూర్పు మండలాల రైతులు రబీలో పాత పద్ధతుల్లో వరి సాగు చేయడం మాని, విత్తనాలు వెదజల్లేందుకు సిద్ధమై పోతున్నారు.

జిల్లాలోని తూర్పు మండలాల్లో అధికశాతం రైతులు వరిని సాగు చేస్తారు. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ప్రతి ఏటా రబీలో 17180 హెక్టార్ల విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేసేవారు. అయితే వర్షాభావం, పెట్టుబడులు వంటి ప్రతికూలాంశాల నడుమ ఈ 'సారి' రబీ సాగు భారీగా పతనమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మారిన వరి సేద్యం తీరు

పెట్టుబడి వ్యయం నుంచి కోలుకునేందుకు రైతులు పాత పద్ధతులకు స్వస్తి పలికి వెదజల్లడంపై సుముఖత చూపుతున్నారు. నీరు సమృద్ధిగా ఉండే ఆయకట్టు భూముల్లో సైతం రైతులు వెదజల్లడానికే సిద్ధపడుతున్నారంటే పరిస్థితి అర్థమవుతుంది. గతేడాది రబీలో శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్ పరిధిలో సుమారు 3 వేల ఎకరాల్లో వెదజల్లడం ద్వారా రైతులు వరి సాగు చేశారు. ఈ సారి రబీలో ఏకంగా 7 వేల ఎకరాల్లో వెదజల్లడం ద్వారా వరి సాగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని స్వయంగా వ్యవసాయాధికారులు చెబుతుండటం గమనార్హం. ట్రాక్టర్, గొర్రు, మనుషుల ద్వారా వెదజల్లడం తూర్పు మండలాల్లో కనిపిస్తోంది. వెదజల్లే ప్రక్రియద్వారా సాధారణ సాగులో వచ్చే దిగుబడే వస్తుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. పెట్టుబడి ఖర్చుతగ్గించడం, సాగు కాలాన్ని కుదించడం, నీటి ఖర్చు వినియోగాన్ని కూడా బాగా తగ్గించుకునే అవకాశాలు ఉండటంతో వెదజల్లే విధానంపై వ్యవసాయాధికారులు ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఆ విధానంపై అవగాహన కల్పిస్తున్నామని చెబుతున్నారు.

ఏటాటా పోలిస్తే ఈ ఏడాది పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయని అన్నదాతలు వాపోతున్నారు. ఎరువులపై 40 శాతం, పెట్టుబడిపై 30 శాతం ఖర్చులు పెరిగాయని రైతులు చెబుతున్నారు. యూరియాపై తప్పా తక్కిన కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందుల ధరలకు స్వేచ్ఛగా పెంచుకోవచ్చని కేంద్రమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఎరువులు, పురుగు మందులపై ధరలు పెంచేస్తున్నారు. గతేడాది రూ.1250 గా ఉన్న డీఏపీ ధర రూ.1350, రూ.1400గా ఉన్న పొటాషియం ధరను రూ.1800కు పెంచేయడం గమనార్హం. రూ.240గా ఉన్న యూరియా ధరను రూ.265కు పెంచారు. అదేవిధంగా ఎకరా పొలాన్ని దుక్కి దున్ని వరినాటు వేసే వరకు కూలీ ఖర్చులు సైతం భారీగా పెరిగాయి. ట్రాక్టర్ బాడుగలు గతేడాదిలో పోలిస్తే 20 శాతం పెరిగాయి. రొటోవేటర్‌కు రూ.800 నుంచి రూ.1100, నాగళ్లకు రూ.800 నుంచి రూ.1000, అడుసు తొక్కేందుకు రూ.800 నుంచి రూ.1100కు పెరిగాయి. ఇతరత్రా కూలీలను కలుపుకుని మొత్తంగా ఎకరా పొలంలో వరినాట్లు వేసేందుకయ్యే పెట్టుబడి రూ.30వేలుగా మారింది. గతేడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికం కావడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో సాధారణ పద్ధతిలో వరి సాగు చేసే బదులు వెదజల్లడమే నయమని రైతులు చెబుతున్నారు.

- **తరుముకొస్తున్న కరువు ఛాయలు**

ధాన్యాగారంగా పిలుచుకునే శ్రీకాళహస్తి డివిజన్‌లో ఈ ఏడాది కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది తొలకరి వర్షాలు తగ్గుముఖం పడటంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణంగా శ్రీకాళహస్తి డివిజన్‌లో సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు వర్షపాతం 720.80 మిల్లీమీటర్లు నమోదయ్యేది. అయితే ఈ ఏడాది 490.14 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. దీంతో రేణిగుంట, ఏర్పేడు మండలాల్లో 30 శాతం మేర వరిసాగు తగ్గనుంది. తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడుపల్లి, కాసరం, చేమూరు ప్రాంతాల్లో చెరువుల్లో నీటి నిల్వలు లేక నాటేందుకు తీసుకొచ్చిన వరి నారును రైతులు వెనక్కిపంపడం జరిగింది. ఈ పరిస్థితుల్లో వరి సాగు రైతులకు మరింత భారంగా మారుతోంది. అరకొర నీటితో కొందరు, బోరు బావుల వద్ద ఇంకొందరు రైతులు రేయింబవళ్లు నిరీక్షించాల్సి వస్తోంది.

ఖర్చు తగ్గించుకునేందుకే: పాండురంగయ్య, రైతు, బోనుపల్లి

నారు మడి పద్ధతిలో ఎకరాకు రూ.7 వేలు అదనంగా ఖర్చు అవుతోంది. ఈ విధానంలో దిగుబడులు బాగానే వచ్చినా ఖర్చు భరించలేక వెదజల్లేస్తున్నాం. అంతేకాకుండా వర్షాలు బాగా పడతాయో లేదో తెలియడం లేదు. పెట్టుబడులు ఎక్కువైనా..ఖర్చులు పెరిగిపోయినా అప్పులు చేసి వరిని పండిస్తున్నాం. తీరా పంట చేతికొచ్చాక తిండిగింజలకు గిట్టుబాటు ధర ఉండటం లేదు. రైతు నష్టపోతే ఆదుకునే పథకమేదీ లేదు. రైతులను ఆదుకుంటామని పాలకులు ఓట్లప్పుడు చెప్తారే తప్ప చేసేదేమీ ఉండదు. ఈ సారి అన్ని ఖర్చులూ పెరిగిపోయాయ్. ప్రభుత్వమే రైతులను ఆదుకునే పని చేయాలి.

వెదజల్లడమే శ్రేయస్కరం: రమేష్ బాబు, ఏడీఏ, శ్రీకాళహస్తి

పెరిగిన పెట్టుబడుల దృష్ట్యా పాత పద్ధతుల్లో వరి సాగుకంటే వెదజల్లే విధానమే శ్రేయస్కరం. గతేడాది నుంచి ఈ విధానంపై రైతుల్లో అవగాహన పెంచుతున్నాం. గొర్రు లేకుంటే ట్రాక్టర్ సాయంతో విత్తితే ఫలితం ఉంటుంది. వెదజల్లే విధానం ద్వారా సాధారణ సాగులో లాగే దిగుబడి వస్తుంది. పెట్టుబడితో పాటు, సాగు కాలం కూడా తగ్గుతుంది. ఈ సారి ఈ విధానంలో ఎక్కువమంది రైతులు సాగుకు మొగ్గుచూపుతుడంటం శుభపరిణామం.

జిల్లాలో కరువే లేదట...!

- 30శాతం వర్షాభావం
- 3 మండలాల్లో 'క్రాప్ హాలిడే'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'జిల్లాలో కరువే లేదు' అని ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపారు. జూన్ నుంచి అక్టోబర్ వరకూ వర్షపాతం పరిశీలిస్తే 574.5 మిల్లీమీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా ఐదు నెలల కాలంలో 399.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. దాదాపు 30శాతం వర్షాభావం నెలకొంది. తిరుపతి జిల్లాలో వెంకటగిరి, పుత్తూరు, వడమాలపేట మండలాల్లో వర్షాధార పంటలు పండించేవారు. అయితే వర్షాలు సరిగ్గా లేకపోవడం, చెరువుల్లో నీరు లేక 'క్రాప్ హాలిడే' ప్రకటించడం గమనార్హం.

తిరుపతి జిల్లాలో 34 మండలాలు ఉన్నాయి. దాదాపు సగం మండలాలు వర్షాధారంగానే పంటలు పండించే పరిస్థితి. మెట్ట ప్రాంతమైన సత్యవేడు, శ్రీకాళహస్తి, నగరి, వెంకటగిరి, చంద్రగిరి నియోజకవర్గాల్లో వర్షాధార పంటలనే పండిస్తారు. శనగ, మొక్కజొన్న, సజ్జ, రాగి, కంది పంటలను పండిస్తారు. దాదాపు 2 లక్షల ఎకరాల్లో పంటల సాగు జరిగేది. అయితే ఈసారి 25వేల ఎకరాల్లో పంటలు వేయకుండా వదిలేశారు. వడమాలపేట, పుత్తూరు, వెంకటగిరి మండలాల్లో ఈ పరిస్థితి ఉంది. ఈ మండలాల్లో అక్టోబర్ నెల వర్షపాతం పరిశీలిస్తే పుత్తూరులో 669.5 మిల్లీమీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా 489.4 మిల్లీమీటర్లు పడింది. -180 మిల్లీమీటర్ల వర్షపాతం తక్కువగా ఉంది. అలాగే వెంకటగిరిలో - 231.2 తక్కువగా ఉంది. వడమాలపేటలో -147.1 తక్కువగా వర్షం పడింది.

ఆ మూడు మండలాలను ప్రకటించాలి : పి.హేమలత, రైతుసంఘం

జిల్లాలో రైతులకు అవసరమైన వర్షం పడిందని, అంతా బాగుందని, కరువే లేదని అధికారులు నివేదికలు పంపడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటివరకూ సగం మండలాలు దుర్భిక్షంగా ఉన్నాయి. చెరువుల్లో నీళ్లు లేక, వర్షాభావం వల్ల పుత్తూరు, వడమాలపేట, వెంకటగిరి మండలాల్లో పూర్తిగా 25వేల ఎకరాల్లో 'క్రాప్ హాలిడే' ప్రకటించారు. ఆ మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి.

నెల	పడాల్సింది (మి.మీ)	పడింది (మి.మీ)
జూన్‌లో	72.8	45.4
జులైలో	103.2	52.2
ఆగస్టులో	114.0	111.6
సెప్టెంబర్‌లో	124.2	169.9
అక్టోబర్‌లో	160.2	20

బోనుపల్లిలో దర్శనమిస్తున్న బీడు భూములు

క్రీడా పోటీల్లో 'ఎంజిఎం' సత్తా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

స్థానిక బైరాగి పట్టెడ లోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు, అక్టోబర్ 25 నుండి 30వ తేదీ వరకు శ్రీ సత్య సాయి జిల్లా చిగిచెర్లలో జరిగిన జూడో పోటీల్లో కే భవ్య పదో తరగతి విద్యార్థిని రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. మరొక విద్యార్థి విద్యా వర్షిని పదవ తరగతి విద్యార్థి, బ్రాంజిమెడల్స్ సాధించింది. మరొక పదవ తరగతి విద్యార్థిని పి, తక్షయ తేజ శ్రీ పాల్గొన్నారు. రాజమండ్రిలో జరిగిన రైఫిల్ షూటింగ్‌లో ఎంజీఎం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కష్ణా జిల్లాలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో ఎంజీఎం పాఠశాల నుండి ఏ చైతన్ పదవ తరగతి విద్యార్థి సిల్వర్ మెడల్ సాధించాడు. బుధవారం ప్రధానోపాధ్యాయులు ఏ మురుగన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా15 వ వార్డు కార్పొరేటర్ తూకివాకం శాలిని మహేష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం విజేత విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసివిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుని ఎం ప్రసన్నలక్ష్మి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు మునయ్య స్థానిక నాయకులుతూకివాకం మహేష్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

'వరల్డ్ కప్ నమూనా' ప్రదర్శించిన 'చిల్లీస్'

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

వరల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భారత్ జట్టు విజయం సాధించాలని హోటల్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హోటల్స్ అధినేత వీరాంజనేయులు (చిల్లీస్ అంజి) ఆశాభావం వ్యక్తం చేశారు. క్రికెట్ వరల్డ్ కప్ ను పురస్కరించుకొని స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హోటల్ లో మూడు అడుగుల క్రికెట్ కప్ నమూనాను తయారుచేసి ప్రదర్శించారు. అంతేకాకుండా వరల్డ్ క్రికెట్ కప్ లో భారత్ విజయం సాధిస్తే ప్రపంచ నలుమూలల భారతదేశ కీర్తి ప్రతిష్టలు నలు దిశల పెరుగుతాయన్నారు. విజయపథం దిశగా భారత జట్టు ముందుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు తయారుచేసిన మూడు అడుగుల వరల్డ్ కప్ నమూనాను నగరవీధుల గుండా చిల్లీస్ రెస్టారెంట్ అండ్ హోటల్స్ సిబ్బందిప్రదర్శించారు.

ఇచ్చిన 'మాట' ఏమాయే...!

అనుప్పల్లి రైతులు 68 నెలలుగా నిరీక్షణ

ప్రజాశక్తి - రామచంద్రాపురం

'మాటకు కట్టుబడి ఉండాలి' అదే పాలకునికి విలువ, మర్యాద. అలాకాకుండా హామీలిచ్చేసి 'మాట తప్పను... మడమ తిప్పను' అని డాంభికాలు పలుకుతూ, హామీలను నెరవేర్చకపోతే జనం కూడా ఎల్లకాలం మోసపోరు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు కోసం ఒక్కనెల రెండు నెలలు కాదు.. 68 నెలలుగా అనుప్పల్లి రైతులు నిరీక్షిస్తూనే ఉన్నారు..

ఉమ్మడి చిత్తూరు జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీ నెమళ్లగుంటపల్లి గ్రామంలో ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా అప్పటి ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2018, జనవరి 10న రైతు సదస్సు నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనూ, కాంగ్రెస్ హయాంలోనూ భూపంపిణీ కార్యక్రమం కింద అనుప్పల్లి రెవెన్యూ లెక్కదాఖలాలోని పేదలకు



దరఖాస్తు పట్టాలను మంజూరు చేశాయి. కానీ సర్వే నంబర్ 410 నుండి 493 వరకూ రెవెన్యూ అధికారులు ఇంప్లిమెంటేషన్ చేయడంలో నిర్లక్ష్యం చూపారు. అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేదనే ఉద్దేశ్యంతో రెవెన్యూ అధికారులు విచారణ జరిపి దరఖాస్తు పట్టాలను రద్దు చేశారు. అనుప్పల్లి పంచాయతీలో 200 మంది రైతులకు సంబంధించి 300 ఎకరాల డికెటి భూములను 2017, జులైలో అప్పటి కలెక్టర్ ప్రద్యుమ్న రద్దు చేశారు. ఈ విషయమై వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి, వైసిపి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, స్థానిక ఎంఎల్ఎ చెవిరెడ్డి దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా రైతు సదస్సులో 'వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీ భూములు మీకు ఇప్పిస్తా' అని హామీ ఇచ్చారు. అయితే అనుపల్లి పంచాయతీలో రద్దయిన డికెటి భూముల రైతులకు సంబంధించి మాత్రం మాట తప్పాడు. మడమ తిప్పాడు. అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగున్నరేళ్ల పాటు తాము నిరీక్షించామని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెబుతామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు నెలల్లో అయినా ఇచ్చిన హామీ గురించి ఆలోచిస్తారా? లేక విస్మరిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

ఉచిత వైద్య శిబిరాలతో ఆరోగ్యం మెరుగు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఉచిత వైద్య శిబిరాలతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఐదు ప్రాంతాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిరోజూ నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా బుధవారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ ఆలయం సమీపంలో తాతానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని స్వయంగా రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ఆసుపత్రులను అధునాతనంగా మార్చిందని, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దామన్నారు. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఆరోగ్య అధికారి డాక్టర్ అన్వేష్ రెడ్డి, సూపర్డెంట్ రవి, హరి మోహన్, కరుణాకర్, వైఎస్ఆర్సిపి నాయకులు దొడ్డారెడ్డి మునిశేఖర్, భరణి యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులివ్వొద్దు

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'భక్తులు శ్రీవారికి సమర్పించే కానుకలను ఒక్క శాతం నిధులను తిరుపతి అభివృద్ధికి కేటాయించాలని టిటిడి బోర్డు నిర్ణయించడం దుర్మార్గం' అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనల్లో భాగంగా తొలితగా తిరుపతి నుంచి ప్రారంభించారు. మంగళవారం రాత్రి తిరుపతికి విచ్చేసిన ఆమె బుధవారం కచపి ఆడిటోరియంలో బిజెపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ భక్తులు హుండీలో వేసే కానుకలను సనాతన ధర్మపరిరక్షణకు మాత్రమే వినియోగించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ దేవాలయాలకు జీర్ణోద్ధరణ కోసం ధూపదీప నైవేద్యాలకు నిధులు కేటాయించాలన్నారు. తిరుపతి అభివృద్ధికి ఒక్కశాతం కేటాయిస్తే దీనిపై ఉద్యమానికి బిజెపి సిద్ధమవుతుందన్నారు. 550 ఏళ్ల పైబడిన పాదాల మండపాన్ని పురావస్తు శాఖ అనుమతి లేకుండా ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. తిరుపతి స్మార్ట్‌సిటీగా మార్చేందుకు కేంద్రం 1695 కోట్లు కేటాయించిందని, ఇప్పటివరకూ 87 అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, కోలా ఆనంద్ పాల్గొన్నారు.

ప్రముఖ రచయిత నామిని సుబ్రమణ్యం నాయుడుకి బుధవారం వై ఎస్ ఆర్ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించిన రాష్ట్ర ప్రభుత్వం నామినికి జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పది లక్షలు నగదు ప్రదానం చేశారు

ఎంసీఏ, ఎంబీఏ కోర్సులలో ఏది బెటర్ ..?

ఆర్‌సిఆర్ బిజినెస్ స్కూల్ కాలేజీ డైరెక్టర్ విశ్లేషణ

ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న ఎంతోమంది విద్యార్థులు ఏ కోర్స్ వైపు ఉన్నత అవకాశాలు ఉన్నాయనే అంశంపై పూర్తిస్థాయి అవగాహన రాహిత్యంతో తికమక పడుతూ ఉంటారని ఆర్ సి ఆర్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ వి.రవికుమార్ చౌదరి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెషనల్ కోర్సులలో ఎంసీఏ, ఎంబీఏ కోర్సులలో ఏది బెటర్ అనే అంశంపై రవికుమార్ చౌదరి "ప్రజాశక్తి "తో మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉన్నత ఆశయంతో డిగ్రీని పూర్తిచేసుకుని ఏ కోర్సులో చేరితే ఉన్నత అవకాశాలు ఉంటాయని సందిగ్ధంలో ఎక్కువమంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. డిగ్రీ పూర్తి అయిన తర్వాత ఐసెట్ ద్వారా ఎంబీఏ లేదా ఎంసీఏ లలో ప్రవేశం పొందచ్చని వెల్లడించారు. ఇప్పటికే చాలామంది ఎంబీఏ, ఎంసీఏ లలో ఏ కోర్సులో చేరాలో తెలియక తికమక పడుతూ ఊగిసలాడే ధోరణిలో ఉన్నారని అన్నారు. ఈ కోర్సులలో ఏ కోర్సులో చేరితే మంచి భవిష్యత్తు ఉంటుంది, ఎవరికి ఏ కోర్సు సరిపోతుంది, దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఐసెట్ 2 విడత కౌన్సిలింగ్ నోటిఫికేషన్ వెలువడుతున్న నేపథ్యంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల స్వరూపం అవకాశాలు భవిష్యత్తు తదితర అంశాలపై ఆయన "ప్రజాశక్తి "తో ప్రత్యేక కథనంలో వెల్లడించారు.

కోర్సుల ఎంపిక ఎలా ....?

మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ (ఎంసీఏ) అనేవి ఉన్నత విద్యపరంగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న రెండు ప్రముఖమైన ప్రొఫెషనల్ కోర్సులు. ఈ రెండు కోర్సులు కార్పొరేట్ రంగంలో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించేవి. ఏది మంచి కోర్సు, ఎందుకు మంచిది, అనేది నిపుణులు కూడా స్పష్టంగా సమాధానం చెప్పలేని ప్రశ్న ఇది. ఎందుకంటే ఈ రెండు కోర్సులలో ఒకదానికొకటి విభిన్నమైనవి. ఒకరు అడ్మినిస్ట్రేషన్ రంగంలో మాస్టర్స్, ఇంకొకరు కంప్యూటర్ అప్లికేషన్లు రంగంలో దిట్ట. కావున ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో దేనికి ఓటేయాలో నిర్ణయించుకోవాల్సింది విద్యార్థులే.

డిగ్రీలో ఏ సబ్జెక్టు తీసుకున్న ఎంబీఏ కోర్సులో చేరవచ్చు. అదే ఎంసీఏ కోర్సులో చేరాలంటే ఇంటర్మీడియట్ లో మ్యాథమెటిక్స్ ఒక ప్రత్యేకమైన సబ్జెక్టుగా చదివి ఉండాలి. రెండు కోర్సులలో ఏ కోర్సు చేసిన రాణించగలము అనే నమ్మకం, విద్యార్థులకు ఉన్నవాళ్లు ఆ కోర్స్ ఎంపిక, ఎంపిక చేసుకున్న కాలేజీ, ఉద్యోగం స్వభావం, కంపెనీలు, వివిధ స్కిల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ నైపుణ్యాలు, స్వీయ లక్ష్యం ఆధారంగా దీని వైపు మొగ్గు చూపాలో నిర్ణయించువచ్చు.

ఎంబిఏ యువతను ఆకర్షిస్తున్న క్రేజీ కోర్సులలో ముందుంది. కంపెనీల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను అందించడం ఈ కోర్సు ప్రధాన లక్ష్యం. కార్పొరేట్ రంగంలో కీలక బాధ్యతలు నిర్వహణ చూస్తున్న బిజినెస్ మేనేజర్లు, సీఈవోలు ఎక్కువ మంది ఎంబీఏ కోర్సు చేసిన వాళ్లే. కార్పొరేట్ కెరియర్ సొంతం చేసుకోవాలనుకునే వాళ్ళు ఎంబీఏ కోర్సు చేరడం ఎంతో ఉత్తమం. మేనేజ్మెంట్ రంగంపై ఆసక్తితో పాటు నాయకత్వ లక్షణాలు కలిగిన గ్రాడ్యుయేట్లు ఎంబీఏ కోర్సులో చేరడం మేలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఇంటర్ పర్సనల్ స్కిల్స్, టీం మేనేజ్మెంట్ నైపుణ్యాలు, బిజినెస్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ఎంబీఏ చక్కగా నప్పుతుందని అన్నారు. దీనికి తోడు కమ్యూనికేషన్ స్కిల్స్, బందంగా పనిచేసే నేర్పు, పని నిర్వహణ సామర్థ్యం, ప్రణాళిక ప్రకారం వ్యవహరించడం, భవిష్యత్తు పరిణామాలను అంచనా వేయగలగడం, బంద పనితీరు మెరుగుపరిచేలా మోటివేషన్ చేయడం, సమన్వయంతో వ్యవహరించడం, సమస్య వచ్చినప్పుడు కారణాలు అన్వేషించడం వంటి నైపుణ్యాలవారు ఎంబీఏ కోర్సును ఎంచుకోవచ్చు అన్నారు.

ఎంసీఏ కోర్సు ఇంజనీరింగ్ కు దీటైన కోర్సుగా పేరుంది. ఇది కంప్యూటర్స్ ఐటీ రంగానికి సంబంధించిన ఉన్నత విద్యా కోర్సు కంప్యూటర్స్ పై ఆసక్తి ఉండి రోజురోజుకు విస్తరిస్తున్న ఐటీ రంగంలో మంచి ఉద్యోగం సంపాదించాలనుకుంటే ఎంసీఏ కోర్సులు ఎంచుకోవచ్చు అని రవికుమార్ వెల్లడించారు. గణిత శాస్త్రం పై పట్టు, ప్రాక్టికల్స్ ఓరియంటేషన్, ప్రాబ్లమ్స్ సాల్వింగ్ నైపుణ్యాలు ఉన్నవారు ఎంసీఏ కోర్సును ఎన్నుకోవడం వలన ఎన్నో మంచి అవకాశాలను సొంతం చేసుకోవచ్చన్నారు. ఎంసీఏ విద్యార్థులకు ప్రధానంగా ఉపాధిని కల్పించే రంగం సాఫ్ట్వేర్ రంగం. ఈ రంగంలో టెక్నాలజీతో పాటు పూర్తి కాలం పని చేయాల్సి ఉంటుంది. కాబట్టి టెక్నాలజీని పరంగా వస్తున్న కొత్త ఆవిష్కరణలు, కంప్యూటర్ లాంగ్వేజెస్ గురించి ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం అవుతూ కొత్త కోర్సులపై పట్టు సాధించాలని సూచించారు. ఏదైనా విషయాన్ని వేగంగా అవగాహన చేసుకుని నేర్పు విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయగలిగిన పట్టుదల కలిగిన వారే ఎంసీఏ కోర్సులు ఎంచుకోవాలన్నారు. ప్రస్తుతం జాబ్ మార్కెట్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, బంద నిర్వహణ, ఇంటర్ పర్సనల్ స్కిల్స్, ఇంట్రడక్షన్లు కూడా కీలకంగా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు ఆయా అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

ఎంబీఏ కోర్సుతో కొలువులు

మార్కెటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, రిటైల్ మేనేజ్మెంట్ వంటి విభాగాలలో ఎంబీఏ అభ్యర్థులకు కొలువులు సులభంగా లభిస్తాయి. ముఖ్యంగా ఎంచుకున్న స్పెషలైజేషన్ బట్టి ఉద్యోగాలు ఇక్కడ ఉంటాయి. మేనేజర్లుగా, ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్, టీం లీడింగ్ ఇతర విభాగాల్లో సమన్వయం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. రిటైల్ ఇండస్ట్రీ, కన్సల్టెంట్ సంస్థలు, హోటల్ ఇండస్ట్రీ, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సంస్థలు, మీడియా రంగం, డిజిటల్ మార్కెటింగ్, ఎడ్యుకేషన్ రంగం తదితర రంగాలలో చేరి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు.

ఎంసీఏ కోర్స్ తో అవకాశాలు

ఈ కోర్సుతో సాఫ్ట్వేర్ రంగంలో చక్కటి అవకాశాలు దక్కించుకోవచ్చు. ఎంసీఏ పూర్తి చేసుకున్న వారికి ఇటీవల కాలంలో ఐటీ రంగంలో అవకాశాలు మెరుగవుతున్నాయి. వెబ్ డిజైనర్, గ్రాఫిక్ డిజైనర్, సాఫ్ట్వేర్ డెవలపర్, ఐటి అడ్మినిస్ట్రేటర్ వంటి అనేక అంశాల్లో వారిగా అనేక కొలువులు పొందేందుకు అవకాశం ఉంది. నైపుణ్యాలు ఉంటే ఐటీ కంపెనీలు, కన్సల్టెన్సీ సంస్థలు, బహుళ జాతి కంపెనీలు, ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు, టెలికాం కంపెనీలు అనేక విధాలుగా అవకాశాలను ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి.

అక్రమ కట్టడాల నిర్మాణాలు వద్దు..

- చెంగారెడ్డిపల్లి గిరిజనుల ధర్నా
- కబ్జా నుండి కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి
- సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకుల మద్దతు

ప్రజాశక్తి -రేణిగుంట: గిరిజన భూముల్లో అక్రమ ఇళ్ల నిర్మాణాల నుండి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తమకు రక్షణ కల్పించి తమ భూములు తమకే అప్పగించాలని కోరుతూ చెంగారెడ్డి పల్లి గిరిజనులు బుధవారం అక్రమ నిర్మాణాలు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. వారి ఆందోళనకు సీపీఎంతో పాటూ పలు వామపక్ష పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చెందిన చెంగారెడ్డి పల్లి గిరిజనుల ఇంటి స్థలాలు కోసం గిరిజన సేవ సంఘం భవనం అవసరాల కోసం సర్వే నెం.538/1బి2బి, 538/1బి2సి ప్రభుత్వ అనాధీనం 2 ఎకరాల 1 సెంటు భూమి కేటాయించారు. ఇప్పటి రేణిగుంట రెవెన్యూ అడంగల్లో ఈ ఏడాది సెప్టెంబరు 17వ తేదీ తీసిన మీ భూమి అడంగల్ రిపోర్ట్లో ఉన్నాయని రేణిగుంట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు బుధవారం ధర్నా చేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గత నెల 28వ తేదీ శ్రీకాళహస్తికి చెంగారెడ్డిపల్లి గిరిజన యువకులను పిలిచి వారి సమస్యను తెలుసుకొని 60 మందికి ఇంటి స్థలం పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. మీ గ్రామంలో భూమి సర్వే చేసి, ప్లాట్లు వేసి, రోడ్లు, తాగునీరు, విద్యుత్ పోల్స్ ఏర్పాటు అధికారుల ద్వారా ఇళ్ల కట్టుకోవడానికి తాము సహకారం అందిస్తానని గిరిజనులకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో నిరసన దీక్ష తాత్కాలికంగా తొలగించారు. అయితే గిరిజన భూముల్లో రెండు రోజులుగా అక్రమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో బుధవారం గిరిజనులు అక్రమ కట్టడాల పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన భూ కబ్జా దళారి రామ్మూర్తి గిరిజనుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. రేణిగుంట పోలీస్ స్టేషన్ సిఐకు ఫోన్ చేసి రామ్మూర్తి తరపున పోలీసులను పిలిపించి కొని గిరిజనులను భయపెట్టే ప్రయత్నం చేశారని, అయినప్ప టికీ గిరిజనులు ఎదురు తిరిగి అక్రమ కట్టడాలు కడుతున్న చెంగారెడ్డిపల్లి గ్రామం వద్ద షామియానాటెంటు వేసుకుని ధర్నా చేపట్టారు. గిరిజనుల పోరాటానికి మద్దతుగా సిపిఎం మండల కార్యదర్శి కె హరినాథ్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటరత్నం, ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు గంగాదేవి, రేణిగుంట కెవిపిఎస్ మండల కార్యదర్శి కె. సెల్వరాజ్, గిరిజన సేవ సంఘం అధ్యక్షులు విజయబాబు, గిరిజన సంఘం కార్యదర్శి సంపూర్ణ, లక్ష్మీ, సుశీల, రేణుకమ్మ పాల్గొన్నారు.

గిరిజనుల ధర్నాకు మద్దతుగా నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజారక్షణ భేరి బస్సుయాత్రను జయప్రదం చేయండి: సీపీఎం

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు జాతాలు తిరుగుతున్న నేపథ్యంలో ఈ నెల ఐదవ తేదీ శ్రీకాళహస్తిలో జరిగే ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్ఛార్జి దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణలో ప్రజారక్షణ భేరి బ్రోచర్ను సిపిఎం కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో గతంలో ఉన్న టిడిపి కాని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు , కడపలో ఉక్కు కర్మాగార నిర్మాణం , పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక ప్యాకేజీ , రైతులకు మద్దతు ధర, రుణమాఫీ , ఉచిత విద్యుత్ , నిరుద్యోగ సమస్య పరిష్కారం, ఉద్యోగులకు ఓపిఎస్ అమల, రాష్ట్రంలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధి, ప్రత్యామ్నా య విధానాలతో అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎంమూడు బస్సు జాతాలు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. రాయలసీమ ఆదోని నుంచి బస్సు జాతా కర్నూలు కడప అనంతపురం జిల్లాల మీదుగా చిత్తూరు తిరుపతి జిల్లాలలో ప్రవేశించి 5వ తేదీ శ్రీకాళహస్తికి వస్తుందని అక్కడ జరిగే బహిరంగ సభలో సత్యవేడు నియోజకవర్గంలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్యవేడు నియోజకవర్గ నాయకులు మెలుగు రమేష్, నాగలాపురం నాగరాజు, మామిడి ధనంజయలు, రమణయ్య, వరదయ్యపాలెం మండలం నాయకులు ఎస్ కె బాషా ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి బ్రోచర్ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు దాసరి జనార్ధన్

చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -రేణిగుంట: జనవిజ్ఞాన వేదిక రేణిగుంట శాఖ ఆధ్వర్యం లో చెకుముకి సైన్స్ సంబ రాల వాల్ పోస్టర్ను బుధవా రం ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా రేణిగుంట అధ్యక్షులు ఉపాధ్యాయులు ఇమామ్ కుప్పుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్సు సంబరాలు 2023 రేణిగుంట పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 33 సంవత్సరాలుగా జరుపుతున్న చెకుముకి సంబరాలు విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందిస్తుందని, నవంబర్ 10 వ తేదీన ఆయా పాఠశాలలో జరపాలని, నవంబరు 30న మండల స్థాయిలో, డిసెంబర్ 17న జిల్లా స్థాయిలో, జనవరి 27, 28 రాష్ట్ర స్థాయిలో జరుగుతుందని, విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఓ వెంకటరమణ పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి సామాగ్రి వితరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : లయన్స్ క్లబ్ విద్యా, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ తెలిపారు. గూడూరు పట్టణంలోని పూల తోటలోని అంగన్వాడీ కేంద్రంలో కేంద్రానికి అవసరమైన పలు పరికరాలను లయన్స్ క్లబ్ సభ్యులు బుధవారం అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి లయన్స్ క్లబ్ సహకరిస్తుందన్నారు. క్లబ్ సేవా కార్యక్రమాలకు సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అనంతరం సిడిపిఓలకు క్లబ్ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే వర ప్రసాదరావు పేర్కొ న్నా రు. గూడూరు పట్టణంలోని సిఎస్ఎం ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వరప్రసాదరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు , పాల్గొన్నారు.

ఓటు నమోదు ప్రక్రియపై ప్రత్యేక డ్రైవ్: తహశీల్దారు

ప్రజాశక్తి -సత్యవేడు: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నవంబర్ 4,5, తేదీలలో డిసెంబర్ 2,3 తేదీలలో ఓటు నమోదు ప్రక్రియపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా సత్యవేడు తహశీల్దార్ షేక్ జకీర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆయా పోలింగ్ బూత్ ప్రాంతాల వద్ద సంబంధిత బిఎల్ఓలు ప్రత్యేక డ్రైవ్ దరఖాస్తులను స్వీకరిస్తారు. 2023 డిసెంబర్ 26వ తేదీ ఈ ప్రక్రియ పూర్తవుతుంది అన్నారు. దీపావళి పురస్కరించుకుని టపాకాయల దుకాణాలు ఏర్పాటు కోసం ఇప్పటికే మున్నెరు రెన్యువల్, కొత్త ఒకటి ఉన్నత ధికారుల అనుమతులు పంపామని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం

ప్రజాశక్తి -సత్యవేడు: భవన నిర్మాణ కార్మికుల సంఘం సత్యవేడులో బాలసుబ్రమణ్యం అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. కార్యదర్శి తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులు చనిపోతే ప్రభుత్వం చేయాలని పెండింగులో ఉన్న డెత్ క్లెయిమ్స్ ని పరిష్కరించాలని, సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని ఇప్పటికైనా జగనన్న ప్రభుత్వం ఉధార వివిధ గత తరహాలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బాబు మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన భవన నిర్మాణ సంఘం భవనాన్ని పూర్తి చేయడానికి దాతల సాయం కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, అశోక్, శేఖర్, మునస్వామి, ఏలుమలై పాల్గొన్నారు.

ఇద్దరికి డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బయో సైన్స్ అండ్ సెరికల్చర్ విభాగం పరిశోధక రాలు ఎస్. షర్మిలకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల విభాగం నీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెరికల్చర్ విభాగం ప్రొఫెసర్ డి.ఎం.మమత పర్యవేక్షణలో "సూక్ష్మజీవుల గట్ ఫ్లోరా విశ్లేషణ బాంబిక్స్ మోరీ కొన్ని జాతులు, దాని ఉత్పత్తి సిల్క్, ఫెకండిటీ అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్శిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. షర్మిల పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. షర్మిలకు డాక్టరేట్ అవార్డు ప్రదానం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ పరిశోధక విద్యార్థి ఎ సురేష్ కుమార్ కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు సిఇ మధు దాయ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఈఈ విభాగం ఆచార్యులు డాక్టర్ వి.ఉషారెడ్డి పర్యవేక్షణలో "పెర్ఫార్మెన్స్ ఆనాలిసిస్ ఆఫ్ ఇంప్రూవ్ద్ ఎస్సీఐఎస్ ఆఫ్ పీవీ సిస్టమ్ ఇన్ వాయిస్ కన్వర్సేషన్" అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్శిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. సురేష్ కుమార్ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. ఏ.సురేష్ కుమార్ కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి శుక్రవారం సమావేశం నిర్వహించాలి: ఏపీవో

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఏపీఓ ఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి పంచాయతీలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతి శుక్రవారం ఉపాధిపై కూలీలతో సమావేశం చేసి కూలీలకు పని కల్పించాలని కోరుతూ డిమాండ్స్ ను తీసుకోవాలని తెలిపారు. ఉపాధి కూలీలతో సమావేశం చేసిన సమావేశంలో సోమవారం నుండి జరిగే పనులు వర్క్ ఐడీలను, పని ప్రదేశాన్ని వారికి తెలపాలని, 7 రిజిస్టర్ లను మెయింటెనెన్స్ చేయాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేయవలసిన వాటిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ సుధీర్, టి ఏలు రామయ్య సరిత, కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెంకయ్య పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయ అదనపు గదులకు భూమి పూజ

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలం లోని తహశీల్దారు కార్యాలయ అదనపు గదులకు సిసిఎల్ పరిశ్రమ సుమారు 22 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన భవనానికి భూమి పూజ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు గౌరీ శంకర్ మాట్లాడుతూ సిసిఎల్ పరిశ్రమ యాజమాన్యం తమను కోరిన వెంటనే స్పందించి వారి సొంత నిధులతో దాదాపు 22 లక్షల రూపాయల వ్యయంతో కార్యాలయ అదనపు గదుల నిర్మాణానికి ముందుకు రావడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సిసిఎల్ పరిశ్రమ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మండలంలో చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. నెల రోజుల వ్యవధిలో కువకొల్లి తారు రోడ్డు కోసం 21 లక్షల రూపాయలు సాధన వారి పాలెం రోడ్డు కోసం 15 లక్షల రూపాయలు, తహశీల్దారు కార్యాలయ అదనపు గదుల కోసం 22 లక్షల రూపాయలు వెచ్చించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎల్ పరిశ్రమ పిఆర్ఓ కృష్ణ కిశోర్, వారి సిబ్బంది తోపాటు మండలంలోని ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయ అదనపు గది నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

జర్నలిస్టు అమరేంద్రకు ఘన సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రముఖ భావకవి, పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి సందర్భంగా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గ్లోబల్ విజ్ఞాన సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు డా. యస్.ప్రసాద్, ప్రముఖ కథా నవలా రచయిత డావిఆర్ రాసాని, ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ, తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు కలిసి ప్రముఖ కవి, సమీక్షకుడు, జర్నలిస్టు డాక్టరు కొత్వాలు అమరేంద్రని సన్మానించారు. ప్రొఫెసర్ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రసిద్ధ సాహితీవేత్తల జయంతి సందర్భంగా ఇలా ప్రముఖ సాహితీ వేత్తలను సన్మానించడం కొత్త ఒరవడి నాంది అని అన్నారు. డా.జి. యస్.ప్రసాద్ మాట్లాడుతూ అమరేంద్ర గత 35 సంవత్సరాలుగా కవిగా, సమీక్షకుడుగా, జర్నలిస్టుగా తెలుగు భాషకు ఎంతో సేవ చేస్తున్నారని తెలిపారు. డా.రాసాని మాట్లాడుతూ దేవులపల్లి ఎన్నో లలితగీతాలు, భావగీతాలు, సినీగీతాలు రచించారని, వారి జయంతి సందర్భంగా మిత్రుడు అమరేంద్రని సన్మానించడం ఆనందంగా వుందన్నారు. సన్మానంలో అమరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి జి20 స్టార్టప్ 20' యాత్రా బృందం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: దేశంలోని వివిధ రాష్ట్రాలు, జి20 దేశాలకు చెందిన సుమారు 520 మంది 'జాగృతి జి20 స్టార్టప్ 20 యాత్ర' బృంద సభ్యులు బుధవారం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారు చేసే లక్ష్యంతో జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తిని నింపుతుంది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి బృందానికి స్వాగతం పలికారు. జాగృతి యాత్ర బృందం శ్రీసిటీకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం 28 దేశాల నుండి 210 పైగా కంపెనీలు శ్రీసిటీలో పెట్టుబడి పెట్టాయన్నారు. ఆటోమోటివ్, లోకోమోటివ్స్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్, వేర్హౌసింగ్ ఇతర పలు విభాగాలకు చెందిన పరిశ్రమలు ఇందులో ఉన్నాయని తెలిపారు. కార్బన్-న్యూట్రల్ తయారీ కేంద్రంగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో పలు పర్యావరణ హిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్థిరమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'ఔత్సాహక పారిశ్రామికవేత్తలతో దేశ నిర్మాణం' లక్ష్యంగా భారతదేశంలో 15 ఏళ్ల నుంచి జాగృతి యాత్ర నిర్వహిస్తు న్నారు. ఈ ఏడాది జి20 స్టార్టప్20 భాగస్వామ్యంతో జి20 ఢిల్లీ డిక్లరేషన్ మేరకు ప్రపంచ అంకుర సంస్థల పర్యావరణం దిశగా యువతను ప్రోత్సహిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో 14 రోజుల పాటు 8000 కిమీ రైలు ప్రయాణం ఈ యాత్రలో కొనసాగుతుంది. 2008 నుండి 7500 మంది భారతీయ, అంతర్జాతీయ యువతను ఈ యాత్ర ప్రభావితం చేసింది. దేశంలోని టైర్ 2, టైర్ 3 జిల్లాలను ప్రధానంగా పరిగణనలోనికి తీసుకుని, ఆయా ప్రాంతాలలో పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ స్థాపనపై ప్రత్యేక దృష్టి సారించింది.

రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు టిడిపి తోనే సాధ్యం: పులివర్తి నాని

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మండలంలోని కమ్మపల్లి పంచాయతీలోని దేశాలు కండ్రిగ దళితవాడ సిద్దేశ్వర ఎస్టీ కాలనీ గ్రామాలలో నాని బుధవారం "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నానికి నాయకులు యువత గ్రామ పొలిమేరల నుంచి పూల జల్లు కురిపిస్తూ బాణాసంచా పేల్చుతూ అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో మహిళలు మంగళ హారతులు పడుతూ ఎర్ర నీళ్ళతో దిష్టి తీసి బ్రహ్మరథం పట్టారు. ముందుగా ఆలయంలో పూజలు నిర్వహించి టిడిపి నాయకులతో కలిసి నాని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అందరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరపత్రాలను పంచుతూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఎం చిన్న బాబు, మాజీ ఎంపీటీసీ సురేష్, ఎం తిరుమలరెడ్డి, సి జనార్ధన్ చౌదరి, మధుసూదన్ నాయుడు, ఆర్ గిరి నాయుడు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ఓజిలి: ప్రమాదవశాత్తూ కార్మికుడు మృతి చెందిన సంఘటన నెలకాస్ట్ పరిశ్రమలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెద్దపరియ నెలకాస్ట్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న గూడూరు పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కోటేశ్వరరావు (28 సం") ఎప్పటిలాగే పరిశ్రమలో బుధవారం క్రేన్ వద్ద విధులు నిర్వహిస్తుండగా క్రేన్తగిలి తీవ్ర గాయాలు చోటు చేసుకోవడంతో పరిశ్రమ యాజమాన్యం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతదేహానికి శవపంచనామా నిర్వహించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదే పరిశ్రమలో ఆరు నెలల క్రితం ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తులు మృతి చెందగా మళ్లీ మరో ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

డిప్యూటీ కలెక్టర్గా గూడూరు తహశీల్దారు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు తహశీల్దారుగా పని చేస్తున్న లీలారాణి కి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాల యంలో ఆర్డీవో కిరణ్ కుమార్ని ఆమె మర్యాద పూర్వకంగా కలి సి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందిన లీలారాణికి పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినంద నలు తెలిపారు.

ఆర్డీవోకి అభినందనలు తెలుపుతున్న డిప్యూటీ కలెక్టర్ లీలారాణి

రక్తదానం ప్రాణ దానంతో సమానం: ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గూడూరులోని ఎస్కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోలో ఎన్ఎస్ఎస్ విభాగం, శాలిస్ నెల్లూరు చాప్టర్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో గూడూరు ఏరియా హాస్పిటల్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. సామాజిక సేవలో తమ కళాశాల భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. శాలిస్ నెల్లూరు చాప్టర్ చైర్మన్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రక్త దానం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఇతరులకు సహాయం చేయడం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 20 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ మహేష్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాలీ సర్టిఫికెట్ కోర్సుకు ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అభివృద్ధికి ట్యాలీ కోర్సు ఎంతో ఉపయోగపడు తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ట్యాలీ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ట్యాలీ సర్టిఫికెట్ కోర్సు వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, సమాచారంలో వాస్తవికత, అధిక సమాచారాన్ని సక్రమంగా మదింపువేయడం, మూల్యాంకనంలో మానవ తప్పిదాన్ని నివారించడం, వ్యాపారాన్ని సులభతరం చేయడం లాంటి ప్రయోజనాలు ఉన్నాయని జి.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఈ సర్టిఫికెట్ కోర్సు ప్రాధాన్యతను, డిమాండును కోర్సు సమన్వయకర్త డా జి. తిరుమలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డా జి. తిరుమలయ్య, డా దేవా, డా వి వాసవి, బి గంగయ్య, డా శ్రీనివాసులు, నాగరాజ, జ్యోతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్

ప్రజాశక్తి -రేణిగుంట : గ్రామ పంచాయతీ ప్రజలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని విప్పమానుపట్టడు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని విప్పమాను పట్టెడు గ్రామపంచాయతీలోని వేమాపురం సంజీవరెడ్డి కాలనీలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా కాయంపేట బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ, బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి ఏరియా మేనేజర్ శ్రీనివాస్ శాస్త్రి, బ్యాంక్ ఆఫ్ ఇండియా కాయంపేట బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ , వాసు పాల్గొన్నారు.

In the Court of the IVth Additional Dist. Judge: Tirupati
I.A.No.449/2019, O.S.No.111/2018
Kamisetty Prabhakar ...Petitioner/Plaintiff
V/s
Kamisetty Varadarajulu (died) and 5 others ....Respondents/Defendants
NOTICE TO RESPONDENT NO.5
R5) A.Jayachandra Babu S/o Adusumali Ramamoorthy Naidu, 3-1, Weavers Nagar Colony, Aranyam Kandriga village and post Narayanavanam mandal, Tirupati District.
Please take Notice that the above petition filed by the Petitioner/plaintiff to implead you as 5th defendant in the above suit is posted to 22.11.2023 for your appearance before IV Addl.District Judge, Tirupati at 10.30 a.m. either in person or through an advcoate and file your objections. Otherwise your matter will be decided exparte.
Date of Hearing: 22.11.2023
By order of court
M.MOHAN RAJU
Advocate, Tirupati

In The Court of The Additional Senior Civil Judge: Tirupati
O.S.No. 94/2022
A.Ranemma & another ...Plaintiffs
V/s
A.Pokkalamma and others ...Defendants
Summons to Defendant No.5
D5) A.Muneswari, D/o late A.Munindra Reddy, D.No.1-103, Vedanthapuram, Avilala Post, Tirupati Rural Mandal, Tirupati District.
Please take notice that the above suit is filed for partition and it stands posted to **08.11.2023** for your appearance and if fails to appear on the said date at 10.30 am., in the above court, the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

In The Court of The Additional Senior Civil Judge: Tirupati
I.A.No.526/2022 in O.S.No. 94/2022
A.Ranemma & another ...Petitioners
V/s
A.Pokkalamma and others ...Respondents
Notice to Respondent No.5
R5) A.Muneswari, D/o late A.Munindra Reddy, D.No.1-103, Vedanthapuram, Avilala Post, Tirupati Rural Mandal, Tirupati District.
Please take notice that the above suit is filed for partition and along with the suit the petitioner filed the above petition for temporary injunction and it is stands posted to **08.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

ఓటర్ల మార్పులు, చేర్పులపై పకడ్బందీగా వ్యవహరించాలి: కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఓటర్ల లిస్టుల నుండి పేర్లు తొలగించేటప్పుడు, కొత్త ఓటర్లను నమోదు చేసే విషయంలో అన్ని ఆధారాలతో పకడ్బందీగా వ్యవహరించాలని బూత్ లెవల్ అధికారులకు తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో జరిగిన సమావేశంలో కమిషనర్ బిఎల్వోలకు సూచనలు ఇస్తూ ముసాయిదా ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి జాబితాలోని ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించి తుది జాబితా సిద్ధం చేసేందుకు పని చేయాలన్నారు. ఇప్పటికే ప్రచురించబడ్డ ముసాయిదా ఓటర్ల జాబితాలో ముఖ్యంగా చనిపోయిన వారి ఓట్లను తొలగించి వున్న వాటిని మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని, చనిపోయిన వారి డెత్ సర్టిఫికేట్ వుందా? లేదా అని పరిశీలించాలని, చనిపోయిన వారికి సంబంధించిన సంబంధికుల నుండి అర్జీ స్వీకరించి వుండాలనే విషయాలను పరిగణలోకి తీసుకొని రికార్డులు సిద్ధం చేయాలన్నారు. కొత్తగా ఓటర్లు నమోదు అయ్యే వారి వివరాలను పూర్తి స్థాయిలో మరోసారి పరిశీలించాలని, డిసెంబర్ 9 వరకు 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ముసాయిదా జాబితా ఓటర్ల వివరాలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ హెచ్ టి పి ఎస్ ://ఓటర్స్ డాట్ ఈసీఐ డాట్ జీవో వి డాట్ ఇన్ అందుబాటులో ఉన్నాయని, ప్రజలు కూడా తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారులు తిరుపతి తహశీల్దారు వెంకటరమణ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, బిఎల్వోలు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహవంతమైన జీవనం గడపాలి: ఎంఇవో

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విశ్రాంత ఉద్యోగులు తమకు చేతనైన ఫలవంతమైన పనులను చేస్తూ నిరంతరం ఉత్సాహ వంతమైన జీవనశైలిని కొనసాగించాలని దీని కోసం పుస్తక పఠనం, ఇండోర్ క్రీడలు చక్కగా ఉపకరి స్తాయని పుత్తూరు మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. పుత్తూరు, కార్వేటినగరం రోడ్డులోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో బుధవారం విశ్రాంత ఉద్యోగుల కోసం మినీ గ్రంథాలయం, దినపత్రికలు, చెస్ క్యారంబోర్డు వంటి క్రీడా సామగ్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ఉద్యోగి అరుణాచలం రెడ్డి 150 ఆధ్యాత్మిక పుస్తకాలను, విశ్రాంత ఎటిఒ టి ఆర్ రమేష్ 2 క్యారమ్ బోర్డు లు, 2 చెస్ బోర్డులు వితరణ చేశారు. పుత్తూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రాజు సాక్షి , ప్రధాన కార్యదర్శి కుప్పయ్య ఆంధ్రజ్యోతి, రామలింగం ఈనాడు దిన పత్రికలకు ఒక సంవత్సరం చందాను విరాళంగా అందిం చారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ సలహాదారు టి ఆర్ రమేష్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల భవనం 365 రోజులు అందుబాటులో ఉంటుం దన్నారు. ఇండోర్ క్రీడలు, దినపత్రికలు అందుబాటులో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రాజు ప్రధాన కార్యదర్శి కుప్పయ్య అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కృపావరమ్మ, బీసీ వర్మ, రామచంద్ర రాజు, అరుణాచలం రెడ్డి , రామలింగం పాల్గొన్నారు.

గ్రంథాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

ప్రజా సేవకే జగనన్న సేవా సమితి ఏర్పాటు: వైసిపి

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : పేద ప్రజలకు సేవలు అందించడమే ముఖ్య లక్ష్యంగా వైయస్సార్ జగనన్న సేవా సమితిని ఏర్పాటు చేశామని వైసీపీ నాయకులు జడ్పిటిసి ఊటుకూరు యామిని భర్త ఊటుకూరు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పిఆర్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని జగనన్న మార్గంలో నడుస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకొని గూడూరు పట్టణం, గూడూరు మండలంలో నిరుపేదలకు విద్య, వైద్యం ఆహారం అందించడమే లక్ష్యంగా జగనన్న సేవా సమితి ఏర్పాటు చేశామని త్వరలో పూర్తిస్థాయిలో సేవా కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. 28 పంచాయతీలకు 19 మంది కమిటీ మెంబర్లతో 250 మంది వాలంటీర్స్ తో సేవా కార్యక్రమాలు చేసేందుకు అడుగులు వేస్తున్నామని దీనికి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం నుండి చదువుల్లో బాగా రాణిస్తున్న ఇంటర్మీడియట్ చదివే ప్రతి పేద విద్యార్థికి సేవా సమితి తరపున సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలో కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

In The Court of The 4th Additional District Judge: Tirupati
I.A.No.003/2021, A.S.No. 35/2016
Tirupati Poojari Purushotham ...Petitioner
V/s
Mangam Prasad Babu (died) and others ...Respondents
Notice to Respondent 3 to 5
R3) M.Chettamma W/o late M.Prasad Babu
R4) M.Janardhan S/o late M.Prasad Babu
R5) M.Harshavardhan S/o late M.Prasad Babu, Nos: 4 and 5 are minors, under the care and custody of their mother, guardian, next friend respondent No.3
Respondents 3 to 5 are residing at D.No.17-6-434, Aravapalli Street, Poola Thota, Tirupati, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioners filed the above petition to set aside the abatement act and it stands posted to **03.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.
M.VIJAYASEKHAR
Advocate, Tirupati.

In The Court of The 4th Additional District Judge: Tirupati
I.A.No.001/2021, A.S.No. 35/2016
Tirupati Poojari Purushotham ...Petitioner
V/s
Mangam Prasad Babu (died) and others ...Respondents
Notice to Respondent 3 to 5
R3) M.Chettamma W/o late M.Prasad Babu
R4) M.Janardhan S/o late M.Prasad Babu
R5) M.Harshavardhan S/o late M.Prasad Babu, Nos: 4 and 5 are minors, under the care and custody of their mother, guardian, next friend respondent No.3
Respondents 3 to 5 are residing at D.No.17-6-434, Aravapalli Street, Poola Thota, Tirupati, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above petition to act as guardian of R4 and R5 by R3 and it stands posted to **03.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.
M.VIJAYASEKHAR
Advocate, Tirupati.

In The Court of The 4th Additional District Judge: Tirupati
I.A.No.004/2021, A.S.No. 35/2016
Tirupati Poojari Purushotham ...Petitioner
V/s
Mangam Prasad Babu (died) and others ...Respondents
Notice to Respondent 3 to 5
R3) M.Chettamma W/o late M.Prasad Babu
R4) M.Janardhan S/o late M.Prasad Babu
R5) M.Harshavardhan S/o late M.Prasad Babu, Nos: 4 and 5 are minors, under the care and custody of their mother, guardian, next friend respondent No.3
Respondents 3 to 5 are residing at D.No.17-6-434, Aravapalli Street, Poola Thota, Tirupati, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above petition to bring the L.Rs of R-1 and it stands posted to **03.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.
M.VIJAYASEKHAR
Advocate, Tirupati.

In The Court of The 4th Additional District Judge: Tirupati
I.A.No.002/2021, A.S.No. 35/2016
Tirupati Poojari Purushotham ...Petitioner
V/s
Mangam Prasad Babu (died) and others ...Respondents
Notice to Respondent 3 to 5
R3) M.Chettamma W/o late M.Prasad Babu
R4) M.Janardhan S/o late M.Prasad Babu
R5) M.Harshavardhan S/o late M.Prasad Babu, Nos: 4 and 5 are minors, under the care and custody of their mother, guardian, next friend respondent No.3
Respondents 3 to 5 are residing at D.No.17-6-434, Aravapalli Street, Poola Thota, Tirupati, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above petition under Section 5 Limitation act and it stands posted to **03.11.2023** for your appearance and fails to appear on the said date at 10.30 am., the matter will be decided in ex-parte.
M.VIJAYASEKHAR
Advocate, Tirupati.